# శ్రీ రమణ జ్యోతి
సెప్టెంబర్ 2018

# Sri Ramana Jyothi
September 2018


ఈ సంచికలో ...

IN THIS ISSUE ...


1. డా॥ కే.యస్. గారి 52వ ప్రసంగం — డా॥ వి. రామదాస్ మూర్తి 3
2. శ్రీదేవి కాలోత్తర జ్ఞానాచార విచార గ్రంథ భాగము — ముదిగొండ వీరభద్రయ్య 11
3. శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు — మల్లాది ఫణిమాల 16
4. జీవన్ముక్తి — డా॥ వి. రామదాస్ మూర్తి 19
5. శ్రీ భగవాన్ పాద సన్నిధిలో — జి. శ్రీహరి రావు 26
6. శ్రీరమణ మహర్షి యొక్క దైవిక లీలలు — మల్లాది ఫణిమాల 29
7. **'I' Is A Door (Part 1)** — Philip Renard 30
8. **Sri Bhagavan, The Living Guru** — V. Krithivasan 35
9. **Ramana's Universal Philosophy** — Dr. M. Hafiz Syed 42
10. **Bhagavan's Teaching On Doership** — S. Kannikeswara Iyer 48
11. **On the Need for Stilling the Mind** — D. Samarender Reddy 50


## Events in Sri Ramana Kendram in September

1. Bhagavan's Advent Day will be celebrated on 2nd September 2018 from 9.00 am to 12.00 noon.
2. 6th September - Punarvasu Satsang - 6.00 - 7.15 p.m.


శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# మనం భగవంతుని చేతిలో పనిముట్లు

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 52వ ప్రసంగం

తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## స్థలమార్పిడి నిరుపయోగం

జీవన క్రమంలో కొన్ని సందర్భాలలో అశాంతికి తట్టుకోవడం కష్టమౌతుంది. వేదాలు, ఉపనిత్తులు, పురాణాలు, భగవద్గీత మొదలైనవి పఠించడం వల్ల ఏమీ ఉపయోగం లేదనుకోవచ్చు. ఇంకెక్కడికైన దూరంగా వెళ్ళిపోవాలన్న తీవ్రమైన ఆలోచన కలుగుతుంది. అందరినీ వదిలిపెట్టి వెళితే హాయిగా వుంటుందనిపిస్తుంది. కాని స్థలమార్పిడి, కుటుంబానికి దూరంగా వుండడం మాత్రం చేత కొత్తగా సుఖశాంతులు ఎంతో కాలం లభించవు. ఎక్కడికి వెళ్ళినప్పటికీ మనసు మనతో వస్తుంది. మనసుకు స్వర్గాన్ని నరకంగా, నరకాన్ని స్వర్గంగా మార్చగల శక్తి వుంటుంది. ఇంతకూ, మనల్ని స్థలాలు మారమని, అందరినీ విడిచి వెళ్ళమనీ ఎవ్వరూ చెప్పలేదు.

అలాగే ఉద్యోగమార్పిడి మొదటి రోజుల్లో కొంత బాగున్నట్లు అనిపించినప్పటికి, అది కూడ తాత్కాలికమే. చేస్తున్న కొద్దీ విసుగు పుట్టడం మొదలౌతుంది. దానికి అంతు వుండదు. అందుకే మనం ఎక్కడ వున్నాము, ఏమి చేస్తున్నాము అన్నదాని కంటే, మనసు ఎలాగ ప్రభావితం చేస్తున్నది అన్నదే ముఖ్యం. మనకు లభించిన పనిని మనకు చేతనైనంత సమర్థవంతంగా చేయాలి. మనం

బాగా లేదనుకొంటున్న పనికోసం ఎందరో ఆరాటం చెందు తుండవచ్చు.

మనం చేస్తున్న పనిని ప్రేమతో చేయాలి. ఇతరులు చేస్తున్న పనిని కాదు. గీతలో శ్రీకృష్ణుడు 'స్వధర్మం' చాలా ముఖ్యం. ఇతరులు చేస్తున్న పనిని గురించి ఆలోచించకు అంటాడు. ఆయన కృప వున్నప్పుడు అది సాధ్యమౌతుంది. ఇది నా విద్యుక్త ధర్మం, దీనిని శక్తి మేరకు చేయాలి అని నిశ్చయించుకోవాలి. నీవు తండ్రిగా వున్నప్పుడు ఆ హోదాకు తగిన పనులను నిర్వర్తించాలి. తండ్రిగా వుండడం ఇష్టం లేదు. కుటుంబం నాకు వద్దు, నేను వెళ్ళిపోయి సన్యాసినౌతాను అనడం తప్పు. తండ్రిగా వున్నందుకు కొన్ని హక్కులు, బాధ్యతలు వుంటాయి. విధివ్రాత అలాగ వుంటే తప్ప కుటుంబాన్ని వదిలి, సన్యాసం స్వీకరించడం కుదరని మాట.

## విమర్శలు, నిరాశ, కష్టాలు

మన బాధ్యత, శక్తి సామర్థ్యాలను బట్టి పనిచేస్తున్నప్పుడు ఇతరులు మెచ్చుకోవాలని అనుకోకూడదు. తరచు విమర్శలు కూడ ఎదురౌతాయి అని గుర్తించకపోతే నిరాశే మిగులుతుంది. నీతి, నిజాయితీగా చేయాల్సిన కర్మలను ఆచరిస్తున్నప్పటికి, మెప్పు లభించకపోవచ్చు. ఏ లంచాలూ తీసుకొనకుండ న్యాయంగా పనిచేస్తే కార్యాలయంలో అప్పుడప్పుడు ఇతరులు ద్వేషించడం,

ఇతరులు ఇబ్బందులు పెట్టడం ఎదుర్కోవలసి వస్తుంది. మెప్పుకు బదులు అసమ్మతిని కూడ రుచి చూడవలసి రావచ్చు.

శ్రీరామచంద్రుడు సీతకు అగ్నిపరీక్ష పెట్టిన తరువాత రాజధానికి తీసుకు వస్తే, ప్రజల్లో పుకార్లు, ఆక్షేపణలు తప్పలేదు. రాజు గనుక బహిరంగంగా విమర్శ చేయకపోయినప్పటికి, సీత ఒక ఏడాదిపాటు లంకలో వుండిపోయిన విషయంలో నిందలు, అనుమానాలు చోటు చేసుకున్నాయి. అదే సామాన్యుల విషయంలోనైతే పరిస్థితి మరింత తీవ్రంగా వుండేది.

ఇక హనుమంతుడి సంగతి చూస్తే, రామదాసుడినని ప్రకటించుకొన్న అతను ఏ సందర్భంలో కూడ తన స్వంతానికి ఏ పనిగాని చేయలేదు. రామకార్యం కోసమే జీవితాన్ని అంకితం చేసినప్పటికి, సీతాన్వేషణలో ఎన్నో కష్టాలు, రాక్షసీ, రాక్షసులను ఎదుర్కొనడంలో ఇబ్బందులూ పడ్డాడు. కాని "రామా, నీ కోసం నేను ఈ కార్యాలను నిర్వర్తిస్తుంటే, నాకెందుకు ఇన్ని కష్టాలు ఇచ్చావు" అని ఎప్పుడూ వాపోలేదు.

మహాభారతంలో ధర్మరాజుకు ఎదురుకాని కష్టమంటూ లేదు. కాని ఏ మొఱ పెట్టకుండ, ఏ ఫిర్యాదూ చేయకుండ అన్నీ భరించాడు. శ్రీకృష్ణుని అత్త కుంతీదేవి చిన్నప్పటి నుండి పడ్డ పాట్లు అన్నీ, ఇన్నీ కావు. శ్రీకృష్ణుడు నిష్క్రమిస్తున్నప్పుడు ఆమెను ఏమి కావాలని అడిగితే "నాకు ఎల్లప్పుడూ కష్టాలు కలిగేటట్లు చేయి. ఎందుకంటే అలాగైతే ఎప్పుడూ నిన్నే తలచుకొంటూ

వుంటాను'' అని కోరింది. అంటే భగవంతుడు తనను మరచిపోకుండ వుండాలన్న ఉద్దేశంతోనే కష్టాలు కలిగిస్తాడు. కాని ఆయనే అన్ని ఇబ్బందులను ఎదుర్కొనే ధైర్యాన్ని కూడ ప్రసాదిస్తాడు. కనుక సమస్యల నుండి పారిపోవాలని ప్రయత్నించడం వృథా శ్రమ.

ఇటీవల కాలంలో గాంధీజీ విషయం గమనిస్తే కూడ ఇదే తెలియవస్తుంది. గాంధీజీ ఈ దేశానికి ఎంతో సేవ చేశాడు. అహింస కోసం పాటుపడ్డాడు. ఏ పదవినీ ఆశించలేదు. ఆ శాంతి దూత ఎవరైన ఒక చెంప మీద కొడితే రెండవ చెంప చూపించ మన్నాడు. కాని ఆఖరుకు ఏమైంది? దుర్మార్గుడొకడు కాల్చి చంపాడు. ఇలాంటి సంఘటనలు ఎందుకు జరుగుతాయో వివరించలేము. మెప్పుగోలు కోరడం, వస్తుందని ఆశించడం మాత్రం పనికిరాదు.

**భయం కారణం కారాదు**

పూజ, జపం, ధ్యానం వంటి వాటిలో నిమగ్నులైతే, మనసు ప్రశాంతత చెందుతుంది. సమస్యలను ఎదుర్కొనే శక్తి కలుగుతుంది. కష్టాలు అందరికీ వుంటాయి. బహుశః మరణించిన వారికి మాత్రం వుండవేమో. వారి సంగతి మనకు తెలియదు గనుక అదీ ఖచ్చితంగా చెప్పలేము. భగవంతునిపై నమ్మకం ఉంచితే, జీవించినంత కాలం సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, శక్తిని పొందుతాము. ఏదో జపం, హోమం చేస్తే కష్టాలన్నీ తొలగి

పోతాయని ఎవరైన చెబితే, అవి రోజూ చేస్తే, సమస్యలు వుండవని అంటే అలా జరుగుతుందా? అవి చేయించే వారి ఇంట్లో సమస్యలు వుండవా? అలాగే, ఇంటి తలపులు మొదలైన వాటి దిక్కులు మార్చమంటే, లేదా ఇంటినే కూలగొట్టమంటే, వేరే ఇంటికి వెళ్ళమంటే, కష్టాలు మాయమౌతాయా?

ఇంట్లో, హోమం, జపం మొదలైనవి చేసినప్పుడు, వేదపఠనాలు విన్నప్పుడు అక్కడ అప్పుడు వెలువడే గుణాత్మక మైన కంపనల వల్ల మనసు, సంపూర్తిగా కాకపోయినా, పాక్షికంగా నైనా ప్రశాంతత చెందుతుంది. అలాగ నెమ్మదించిన మనసు సరిగా ఆలోచన జరిపి సమస్యల పరిష్కారం దిశలో పనిచేస్తుంది. అవన్నీ మంచివే. కాని కొత్తగా దేవుని పట్ల ఏర్పడిన భయం కారణంగా వాటిని చేయరాదు. ఇష్టంగా, ప్రేమతో చేయాలి.

దేవుడు ఎల్లప్పుడూ మనల్ని శిక్షించడమే పనిగా పెట్టుకోడు. దేవుని లక్షణం ప్రేమ చూపడం. అప్పుడప్పుడు శిక్షిస్తాడు, నిజమే. సమస్యలు అసలు లేకుంటే మనలో గర్వం పెరుగుతుంది. అందుకే భగవాన్ అంటారు, కష్టాలు మన దుడుకుతనాన్ని పోగొట్టడం కోసమేనని. కష్టాన్ని అనుభవించడంతో మనలో ప్రేమ, అవగాహన పెరుగుతాయి. మనసు కలతగా వున్న సమయంలో మనం భగవంతునికి శరణాగతి చెందితే, ఏ పని చేస్తున్నప్పటికి, అది మనం కాదు, ఆయనే చేయిస్తున్నాడన్న భావన ఏర్పడుతుంది.

## భగవంతుని చేతిలో పనిముట్టు

మనల్ని భగవంతుని చేతిలో ఒక పనిముట్టుగా భావించి నప్పుడు కర్మఫలం మీద అదుపులేదని తెలియవస్తుంది. "కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన । మా కర్మఫల హేతుర్భూః మాతే సంగో2స్త్వకర్మణి" అన్నాడు భగవద్గీతలో శ్రీకృష్ణుడు. కర్మ ఫలాన్ని ప్రభువు ప్రసాదిస్తాడు. నిజాయితీతో మనకు లభించిన పనిని నిర్వర్తించడమే మన కర్తవ్యం. అప్పుడు ఫలితాలను పట్టించుకోకుండ, ధైర్యంగా, ఏ ఫిర్యాదూ చేయకుండ సమస్యను ఎదుర్కొంటాము.

సుత్తిని ఉదాహరణగా తీసుకోండి. సుత్తితో కొట్టినప్పుడు సుత్తి కొడుతోందని మీరు చెప్పినప్పటికి, ఇతరులకు సుత్తి తానుగా కొట్టడం లేదని తెలుసు. సుత్తి ఏమీ చేయడం లేదు. మీరు చేస్తున్నారు. సుత్తితో పని చేయిస్తున్నారు. సుత్తి ఒక పనిముట్టు మాత్రమే. దానికి ఇష్టాయిష్టాలు వుండవు. ఆ పని అయిన తరువాత దాన్ని ప్రక్కకు పెట్టేస్తాము. మెల్లిగా కొడితే సుత్తి సంతోషించదు. గట్టిగా కొట్టినప్పుడు బాధపడదు. స్వతహాగా దానికి ఏ భావన వుండదు. జ్ఞానులు అలాంటి స్థితిలో వుంటారు. చేయాలి గనుక ఏదో పనిని చేస్తుంటారు. అంతేగాకుండ ఏ పని చేస్తున్నప్పటికి, ఎంతో సంతోషంగా, ప్రశాంతంగా వుంటారు. ఎంతో సమర్థవంతంగా కార్యాలను నిర్వర్తిస్తూ, నేను, నాది, అన్న ఆలోచన, మమకార, అహంకారాలు లేకుండ వుంటారు.

హనుమంతుడు, భీష్ముని విషయంలో ఏమి జరిగింది? తమ తమ ప్రభువుల (హనుమంతుడు శ్రీరాముని భీష్ముడు శ్రీ కృష్ణుని) పై భారం మోపి, తాము కర్తవ్యాలను నిర్వర్తించారు. జనక మహారాజును గురించిన ఒక గొప్ప విషయం చెప్పాలంటే, రాజుగా ఆయన తన రాజ్యాన్ని చాలా చక్కగా పరిపాలించాడు. కాని ఎప్పుడూ రాజ్యం తనది అని అనుకోలేదు. దాని పట్ల వ్యక్తిగతమైన ప్రేమ వుండేది కాదు. నేను రాజును, రాజ్యాన్ని పరిపాలించాలి, అంతవరకే, అలాంటి దృక్పథం ఏర్పడాలంటే భగవంతుని కృప కావాలి, ఆయన చేత పూర్తిగా రక్షింపబడి వుండాలి.

## విస్తృత దృక్పథం

మరొక సంగతి మన కోరికలను తీర్చుకొనడం ద్వారా శాంతి లభించదు. భగవాన్ "నీ స్వభావమే ఆనందంగా వుండడం. నీవు నీ చిన్న మనసుకు మాత్రమే పరిమితం కావద్దు" అంటారు. మనసు యొక్క స్వార్థపరత్వం తగ్గేకొద్ది, మనం దీన్ని గురించి ఎక్కువ ఆలోచిస్తాం. మనం చేయవలసిన కర్మలు సమర్థవంతంగా చేస్తాము. బదులుగా ఏమీ ఆశించకపోవడం వల్ల మనసు హాయిగా వుంటుంది. అది వర్ణనకు అతీతమైన స్థితి. పేదలకు ఆశ్రమాలలో వృద్ధులకు సహాయం చేసినప్పుడు, వారు సంతోష పడితే, మనమూ ఎంతో ఆనందిస్తాము. మన కోరికలను మాత్రం తీర్చుకొనడం కంటే, ఇతరులకు ఆశించకుండ ఇచ్చినది ఎంతో ఎక్కువ సుఖాన్ని ఇస్తుంది.

ఏమైనప్పటికి, భగవంతునిపై నుండి ధ్యాస మరల్చకుండ వుంటే, ఆయన మనకు అన్ని విధాల ప్రశాంత స్థితిని ప్రసాదిస్తాడు. భగవద్గీతలో "అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే । తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం।" అని శ్రీకృష్ణుడు ప్రకటించాడు. ప్రభువును తరచు తలచుకొంటూ వుంటే, మనకు శాంతిని ఇస్తాడు. రోజువారీ అవసరాలకు తానే బాధ్యత వహిస్తానని భరోసా ఇచ్చాడు. సత్సంగాలలో పాల్గొంటూ, ఉపనిషత్తులు, పురాణాలు, గీత లాంటి వాటిని పఠించే ఉద్దేశం అదే.

*  *  *

**శ్రీ రమణజ్యోతి సంవత్సరీక చందాను (రూ.50/- నుంచి రూ.80/-కు) మరియు జీవిత చందాను (రూ.500/- నుంచి 750/-కు) పెంచిన విషయం పాఠకులకు తెలుసు. ఇప్పటివరకు ఈ అధికమొత్తాలను చెల్లించని చందాదారులు దయచేసి ఈ మొత్తాలను చెల్లించివలసినదిగా ప్రార్థన.**

శ్రీ శంకరులు బోధించిన

# శ్రీదేవి కాలోత్తర జ్ఞానాచార విచార గ్రంథ భాగము

## (శ్రీరమణుల వాగమృతధారా సహితము)

- తెలుగు అనువాదం: ముదిగొండ వీరభద్రయ్య

(గత సంచిక తరువాయి)

22. ఈ సర్వమున కాధారమ్ము లేదు, నిరాధారమే దీని దీపింపజేయు దీని నిరాధారమొనరించి నిరాలంబుడగు.

23. మహాశూన్య వ్యాపకమగు నీ వ్యోమాకారమ్ము నెవడు భావించడో అతడు లోకమందు సంసారియగు - కోశమందలి పట్టుపురుగు చందమ్మున.

24. యోనులన్నిటిలోను మాటి మాటికి మహాక్లేశమే సర్వజీవులకు సర్వ క్లేశ విముక్తి కొఱకు ధ్యానించగావలె మహాశూన్యమ్మును.

25. జ్ఞానసిద్ధినిమిత్తముగ, క్రియాచర్యలు చెప్పిరే గాని సాలంబనయోగ త్యాగమ్ముతో, నిష్ప్రపంచము చింతించవలె.

26. పాతాళమ్మునుండి శక్తివఱకు, పరస్పరాధారితములన్నిటిని శూన్యమనియెడి అస్త్రముచేత, భంగించువాడెవ్వడో వాడె శూన్యవేది.

27. విషయాసక్తమగు చిత్తము, మర్కటముకన్న చంచలము సర్వశూన్య పదమందుంచిన, నిర్వాణము ప్రాప్తించును.

- వాసనల ఒరపిడికి జ్ఞానం చలించకుండ లేదు. కాని సద్గురు సన్నిధిలో వాసనలు, మంత్రరుద్ధమైన అగ్నివలె, చచ్చుబడి, మనస్సు స్తబ్ధమై సమాధి సిద్ధిస్తుంది.

- నిర్వాణమంటే పూర్ణత. పూర్ణస్థితిలో విషయము లేదు; కర్త లేదు. చూచుటకు, తెలియుటకు, అనుభవించుటకు అక్కడ ఏమీ ఉండదు. చూచుట, యోచించుట మనః ప్రవృత్తులు. నిర్వాణంలోనూ, 'నేనున్నా'ననే శుద్ధ చిత్తానందం తప్ప వేరేమీ ఉండదు.

**28.** సర్వతత్త్వములు తాను కాని, తాను దేహమ్ము కాదు
**సర్వాభిన్నమగు "నేనున్నాన"ను చైతన్యము సర్వతో ముఖమైనది.**

- ''నేనున్నానన్న''దే సాక్షాత్కారం. ఈ ఆచూకీని సాక్షాత్కారమయ్యే వరకూ వెంటాడుతుండటమే విచారమార్గం. విచారమూ, సాక్షాత్కారమూ ఒకటే.

- మంటనుంచి నిప్పుకణం లేచినట్లు ఆత్మనుంచి అహంకారం లేస్తుంది. లేవగానే దేనితోనో తాదాత్మ్యం చెందుతుంది అజ్ఞానిలో. అట్లా దేనితోనైనా ఐక్యత చెందకుండా అది ఉండలేదు. అట్లా దేనితోనైనా ఐక్యత చెందే దాని ప్రవృత్తిని నాశనం చేస్తే అది శుద్ధంగా ఉండటమే కాక, తన మూలంలో నిమగ్నమయి పోతుంది కూడా. శరీరంతో ఐక్యతను చెందటాన్ని తప్పుగా దేహాత్మ బుద్ధి అంటారు. (నేను దేహాన్ని అనే భావం). ఇది పోతేనే కాని సత్ఫలితాలు రావు. ఎప్పుడూ రెండు ఆలోచనలకు నడుమగల వ్యవధిలో "నేను" అనేది శుద్ధరూపంలో అనుభవసిద్ధమవుతుంది. గొంగళిపురుగు ఒకదాని పట్టు విడవాలంటే రెండోది దొరకాలి. అహంకారం కూడా అంతే. ఏ ఇతర వస్తువులూ, ఆలోచనలూ దాని పట్టుకి చిక్కనపుడే దాని స్వరూపం తెలుస్తుంది.

**29.** **బాహ్యాంభ్యంతరములందాకసము వోలె నీ సర్వమ్ము వ్యాపించు. రూపరహితమగు నీ శ్రేష్టానందమ్ము జూచి ఆనందమే అగుదురు కద.**

**30.** **ఇంధనము లేని యగ్ని స్వయముగ నెట్లు శమియించు గ్రహించుటకేదియు లేని మనసట్లే స్వయముగా లీనమౌ.**

**31.** **మోహికా మూర్ఛమాయా స్వప్నములను చతురవస్థలతో సుషుప్తి జాగ్రదవస్థలను సర్వమున్ పరిత్యజించవలె.**

**32.** **సూక్ష్మముగ దేహ బద్ధ ప్రాణమ్మునుండి చిత్త బుద్ధ్యహంకారముల నుండి**

**సర్వమ్మునుండి అభిన్నమిదియని చింతించిన పొందెదరు చిత్తు.**

- నీ సహజస్థితిలో ఉండు. వానికన్నింటికి 'అహం' భావనే ఆసరా. ప్రపంచము నీవద్దకు తన్ను తెలుపుకుంటున్నదా? నీవు గదా 'ఇది ప్రపంచం' 'నేను దేహాన్ని'' అనడం. కాబట్టి అవన్నీ నీ నిశ్చయాలే. నీవెవరవో తెలుసుకో. ఈ సందేహాలన్నీ నశిస్తాయి.

- అహంతా విసర్జనమే సత్యం. అహంతా నాశం జరిగేది, దాని యధార్థ్యాన్ని వెదుకుట చేతనే. అహంత ఒక పదార్థం కాదు. మనం పెద్దగా యత్నించకనే అది నష్టమై, సత్యం ప్రకాశిత మవుతుంది. ఇది ఋజువైన మార్గం.

**33.** **చురుకుతనము కోల్పోవుచిత్తము నిద్రాస్మరణాదుల చేత ప్రయత్నముచే జాగృతమొనరించి మాటిమాటికి నద్దాని తన చోటనుంచుము (స్వస్థం)**

- నిన్ను కాపాడుకోవలసింది చేష్టలుడిగిన స్థితి నుంచి.

జాగ్రన్నిద్రలు ఒక దానినొకటి వెంబడిస్తే, అట్టి నిద్ర నిజమైన నిద్ర కాదు. అట్టి జాగ్రత్తు నిజమైన జాగ్రత్తు కాదు. నీవిపుడు మేల్కొనియున్నావా? లేవు. నీ నిజస్థితిని తెలుసుకొనుట (అందు మేల్కొనుట) అవసరము. నీవు అసత్యమైన నిద్రలో గాని, అసత్యమైన జాగ్రత్తులో కాని చిక్కుపడకు. అందుకే "లయే సంబోధయేచ్చిత్తమ్", "విక్షిప్తం సమయేత్ పునః" అంటే ఈ అవస్థలు వేనికీ లోనుగాక మెలగుమని యర్థం. వాటి మధ్య నీ నిజస్వభావాన్ని కలుషితం గానీక మెలగుమని యర్థం.

**34. చిత్తము నిశ్చలమైనపుడు కదలించకు మద్దాని మే రీతినైన ఎట్టి చింతనయు చేయకు మదియె స్థిరపరచు దాని నచట.**

- శాంతి ఆత్మానుభవము. దాన్ని ఏ విధంగానూ చెదరనీయ గూడదు.

- (నీ శాంతి) శాశ్వతం అయితే అదే ఆత్మానుభవము.

**35. ఆశ్రయాలంబనల పొలగుచిత్తము నిరాశ్రయ మొనరించు మీరీతి చంచలమగు దాని నిశ్చలమొనర్చి, కదల్చగా వద్దా నిశ్చలతను.**

**36. సర్వభూతములు లయింపగా ఆకసము నిర్మలమైన యట్లు ధ్యానించు సర్వవ్యాప్తమగు స్వకీయనిర్మల రూపమ్ము.**

**37. వాయు సమముగ చలించు చిత్తమ్ము నిశ్చలమొనరించుచో అదియె జన్మ సాఫల్యమ్ము పాండిత్యమ్ము నదియె సుమ్ము.**

**38. పైన గాని, నడుమ గాని, క్రిందగాని, మఱియెచట గాని, చిత్తమ్ము నిలుపవద్దు, అట్టి ధ్యానరీతి వదలి నిరాశ్రయ చేయు మెపుడు దాని.**

- మూలాధారం అథోభాగంలో, మధ్యలో హృదయం, సహస్రారం వీటన్నిటికీ పైభాగంలో ఉన్నవనుకోటం, అంతా తప్పు. ఒకమాటలో చెప్పవలెనంటే యోచించటం నిజంగా నీ స్వభావం కాదు.

- నీవు నీవుగనే ఉండు. క్రిందికి దిగివచ్చేది కాని, ప్రత్యక్ష మయ్యేది కాని ఏమీ లేదు. అహమికను వదిలించుకొనడమొక్కటే నీవు చేయవలసిన పని. (షట్చక్రాలపై ధ్యానించడమన్న దాని గురించి ఇది చెప్పబడింది).

**39.** **చిత్తము నిద్రలోనికి జారుకొన్న మేలు కొన జేయు మద్దాని!**
**చెదిరిపోయిన నద్దాని శమింప జేయి!**
**ఈ రెండును కాని స్థితి కలిగినపుడు!**
**అద్దాని చలింప జేయవద్దు!**

**40.** **చిత్తమెపుడు సర్వావలంబ వర్జితమయి, నిరాశ్రయమగు**
**అట్టి ముక్తమానసావస్థయె ముక్తి లక్షణమని తెలిసికొనుము.**

**41.** **సర్వాలంబన శూన్యమనమును హృదియందు నిలుప**
**ఉద్భవమగు స్పష్ట జ్ఞానమ్ము అభ్యాస పరత్వము కల్గించు.**

**42.** **శ్రేష్ఠ శూన్యమునెవరు ధ్యానింతురో వారలందభ్యాస**
**పరులగుచు**
**జన్మ మృత్యురహితమగు పరమ స్థానమ్ము పొందెదరు.**

- 'శూన్య' 'అతిశూన్య', 'మహాశూన్య' అన్నీ ఒకే అర్థం కలవి. అవి సద్వస్తుపరాలు. (సశేషం)

# రమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు
# ముదలియార్ పాటి

శ్రీ భగవానులను అత్యంత భక్తిశ్రద్ధలతో సేవించినవాళ్ళలో ముదలియార్ పాటి ఒకరు. ఆమె మొదట తమ గ్రామంలోని ఒక సాధువును సేవించేవారు. ఆ సాధువు మరణించేటప్పుడు ఆవిడ, “ఇకపై నాకు ఎవరు దిక్కు? నేను, నా కుటుంబము ఏమి చేయాలి?” అని అడిగారు. అందుకాయన తిరువణ్ణామలైలో ఒక మహర్షి ఉన్నారు. మీరందరూ అరుణాచలానికి వెళ్ళి ఆయనను సేవించుకొండని చెప్పారు.

ముదలియార్ పాటి భగవాన్ వద్దకు 1910లో వచ్చినప్పుడు భగవానును విరూపాక్ష గుహలో చూసినప్పుడే ఆయనకు తన చివరి వరకూ భోజనము సమర్పిస్తానని అనుకున్నారు. భగవానులకు భోజన సమర్పణ చేస్తున్న క్రమంలో ఆమె యావదాస్తినీ కోల్పోయింది. ఆ తరువాత బజారుల్లో నువ్వులు కొని వాటి నుంచి నూనె తీసి, అమ్మగా వచ్చిన డబ్బుతో భగవాన్‌కు భోజనము తయారు చేసెడిది.

భగవానులు, “నాకు ఇద్దరు వ్యక్తులంటే భయము. వారు ముదలియార్ పాటి, ఇంకను రామనాథ బ్రహ్మచారి” అని చెప్పడం జరిగింది. వారి యొక్క భక్తికి, నిస్వార్థ సేవకు, సంపూర్ణ శరణాగతికి ఆయన పూర్తిగా వశులగుటయే అందుకు కారణము. భగవాన్ కొండ క్రింది ఆశ్రమమునకు వచ్చినప్పటికీ ఆమె భోజనము

పంపడం మానలేదు. పాటి అరుణాచలం వచ్చేటప్పటికే కడు వృద్ధురాలు. పైగా కంటి దృష్టి కూడా తగ్గింది. ఒకరోజు ఆమె వడ్డన చేస్తున్నపుడు, భగవాన్ విస్తరిపై కాలు వేసింది. ఆశ్రమము వారు ఆమెను, "నీకు అంత కనుపించనప్పుడు ఎందుకు వస్తావు" అని గద్దించారు. ఆమె, "బాబూ, నేను భగవానులను చూడ లేకున్ననూ, వారు నన్ను చూస్తారు గదా! వారి దృష్టి నాపై పడిన అదియే నాకు అనుగ్రహము" అని జవాబిచ్చింది.

భగవాన్ యొక్క అనారోగ్య కారణంగా వారికి మొదటి శస్త్ర చికిత్స జరిగినప్పుడు, ఆయనను చూడాలనుకున్నప్పటికి పూర్తిగా అంధురాలు కావడం వలన చూడలేకుండినది. అయినను పట్టు బట్టి ఆశ్రమానికి వెళ్ళింది. భగవాన్ దగ్గరకు తీసుకురాగానే ఆమె ఎంత కళ్ళు చిట్లించి చూసినప్పటికి ఆమెకు శ్రీ భగవాన్ కనిపించ లేదు. అప్పుడే వారు స్వయంగా, "అవ్వా! నేను బాగానే ఉన్నాను. నా ఆరోగ్యము బాగున్నది" అని చెప్పారు. కాని ఆమె తృప్తి పడక హాలు బయట ద్వారము వద్ద నుంచున్నది. భగవాన్ బయటకు రాగానే వారిని తన చేతులతో ఆపాదమస్తకము తడిమి, తడిమి చూచి తృప్తి పడింది. ఆమె ఒక్కరికే శ్రీ భగవానులను తాకుటకు అనుమతి ఉండేది. "అవ్వా! ఇప్పుడు తృప్తియేనా?" అని భగవాన్ అడిగారు.

ఆమె తమ చివరిదశలో ఆశ్రమానికి దగ్గరకల రమణనగర్‌లో నివసించేటప్పుడు, ఆమెను చూసేందుకు కుంజుస్వామి, సూరినాగమ్మ, విశ్వనాథస్వామి గార్లను భగవాన్ పంపేవారు. 1949

నాటికి ఆమె పూర్తిగా వృద్ధురాలై, తన కోడలిని, కంటి చూపును, సమస్తాన్ని పోగొట్టుకున్నారు. భగవాన్ రోజూ ఆమె యోగక్షేమాలను గురించి విచారించేవారు. అట్టి పరిస్థితిలో కూడా పాటి భగవాన్‌కు వంట వండి, భోజనము పంపడం మానేవారు కారు. తాను వండిన వంట శ్రీ భగవానులకు చేరేలాగే గమనించుకొనేవారు. ఆమె తన చివరిరోజు కూడా భగవానులకు భోజనము పంపి, అది వారికి అంది, భగవాన్ భోజనము కాగానే తనకు తెలియజేయమని చెప్పి, ఆ కబురు చేరినంతనే ఆమె కనులు మూసుకుని ప్రశాంతంగా శరీరాన్ని వదిలివేశారు.

ఆమె భౌతిక కాయాన్ని భగవాన్ ఆత్మసాక్షాత్కారము పొందిన వారివలె పూడ్చిపెట్టవలసిందిగా కుంజుస్వామిని, మరి కొంత మందిని కోరారు. అంతకుముందు ఎచ్చమ్మాళ్ పోయినపుడు, ''ముదలియార్ పాటి యింకా జీవించివున్నారు'' అన్న భగవాన్, పాటి మరణవార్త వినగానే వారి భుజములపై నుండి పెద్ద భారం దిగిపోయిందన్నారు.

జగజ్జనని అళగమ్మాళ్ రూపందాల్చి భగవానులకు జన్మ నచ్చినప్పటికీ, రత్నమ్మాళ్, మీనాక్షీ అమ్మాళ్, దేసురమ్మాళ్, ఎచ్చమ్మాళ్, ముదలియార్ పాటి భగవానులకు భోజనం పెట్టి పోషించారు. భగవాన్ వారందరికీ ఆత్మసాక్షాత్కారము ప్రసాదించి, తమ కృతజ్ఞతను తెలియచెప్పారు.

- సేకరణ: మల్లాది ఫణిమాల

ఆధారాలు: శ్రీ రమణ పెరియ పురాణం

# జీవన్ముక్తి

(మౌంటెన్‌పాత్, ఏప్రిల్-జూన్ 2009 (సంపుటి 46, సంచిక-2) లో 'జీవన్ముక్తి' అన్న శీర్షికతో ప్రచురితమైన, డా॥ జాన్‌గ్రీమ్స్ గారి 'కీవర్డ్' నుండి ఎన్నుకొనబడిన భాగాల స్వేచ్ఛానువాదం)

అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## ముక్తి సదేహమా, విదేహమా?

శ్రీరమణ మహర్షిని ఒక ఋషి, జ్ఞాని, జీవన్ముక్తుడు, శరీరాకృతి దాల్చిన అద్వైత ఆత్మగా అభివర్ణించారు. ఇందులో మార్మికము, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఒక వ్యక్తి ఒకే సమయంలో ద్వైతానికీ, దానికి భిన్నంగాను కూడ వున్నట్లు కనిపించడమన్నది. మరొక విధంగా చెప్పాలంటే, ఇతరులకు రెండు పరస్పర విరుద్ధమైన స్థితులలో ఒకే సమయంలో అగుపడడం, విషయ గుణదోష విచారణ చేసేవారు శరీరధారి ముక్తుడుగా వుండడమన్న భావన విరుద్ధమైనదంటారు. ముక్తి అంటే శరీరం లేని స్థితి అన్న నిర్వచనాన్ని గణనలోనికి తీసుకున్నప్పుడు శరీరాన్ని ధరించిన ఒక వ్యక్తి ముక్తి పొందడమన్నది ఎలా సమర్థించవచ్చునని వాదిస్తారు. ఒకవైపు జ్ఞానోపార్జనతో అజ్ఞానము, అన్ని కర్మల ఫలితాలు నశిస్తాయని అంటాము. మరి అలాంటప్పుడు సంతరించు కున్న ప్రారబ్ధ కర్మల ఫలితంగా శరీరధారణ జరుగుతుందని అంగీకరిస్తే, అవి రెండూ విరుద్ధ భావనలు కావా?

ఈ సందర్భంలో, స్థూలంగా మనకు మూడు ప్రశ్నలు ఎదురవుతాయి: (1) మోక్షం అజ్ఞాన నాశన ఫలితంగానని పరిగణిస్తే,

అజ్ఞానఫలితమైన భౌతిక శరీరం యొక్క ఉనికి, వాస్తవ చర్యలు ఎలా సాధ్యం? (2) మోక్షం అన్నది అప్పటికే సాధింపబడిన స్థితి అయినప్పుడు, మళ్ళీ బంధవిముక్తి, మోక్షముల ప్రసక్తి ఎలా వస్తుంది? (3) 'శరీరంతో ముక్తి' (జీవన్ముక్తి) అని, రూపరహితమైన ముక్తి (విదేహముక్తి) అనే వ్యత్యాసానికి చోటు ఎక్కడుంది?

ఆదిశంకరాచార్యులు, శ్రీరమణులు, ఆత్మానుభవంతో అన్ని కర్మలు నాశనమౌతాయంటారు. ముక్తిపొందిన వ్యక్తి తన ప్రారబ్ధ కర్మల ఫలితాలన్నీ (సుఖాలు, లేదా బాధలు) అనుభవించడం విముక్తికి ముందే ముగించుకొనవలసిన అవసరం లేదంటారు. భౌతిక దేహం ఇంకా వున్నదా లేదా అన్నదానితో ముక్తి పొందిన వ్యక్తికి సంబంధం లేదు. బయట నుండి గమనించేవారికి అలాంటి వ్యక్తి ఉద్దేశపూర్వకంగానే చర్యలు జరుపుతున్నట్లు, వాటికి వారు కారణభూతులైనట్లు, అగుపడుతుంది. కాని వారు మాత్రం అలాంటి భ్రాంతి, భ్రమలకు లోనుకారు. ఏ విధమైన కోరికలు లేని ఆ వ్యక్తి మనం భావించే తరహాలో పనులు నిర్వర్తించరు. ఒకవేళ నిగూఢమైన తలపులు, భావనల వల్ల అలా ప్రవర్తించ వలసి వచ్చినప్పటికి, దానికి ఏ ఒక 'కేంద్రం'గాని కారణభూత మైనట్లు మనం భావించలేము. ఒక పంకా ఆపు చేయబడిన తరువాత కూడ, ఆ పూర్వపు ప్రభావం వున్నంత కొద్దిసేపటి వరకు కొంత తిరుగుతున్నట్లుగా మనం అలాంటి చర్యలను భావించ వచ్చు. జీవన్ముక్తుని కర్మల అనుభవం పూర్తి అయిన వెంటనే శరీరం రాలిపోతుందని అంటారు. కాని నిజంగా చూస్తే,

జీవన్ముక్తుడు చర్యలు జరుపుతాడనడాన్ని ఒక అపార్థంగానే భావించాలి.

### క్రొత్త భావన

అసలు 'జీవన్ముక్తి' అన్నది ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక అతి సృజనాత్మకము, నవీనమైన భావనగా పరిగణించవచ్చు. 'జీవన్ముక్తి'ని ప్రతిపాదించిన భారతీయ తత్వశాస్త్ర విధానాలన్నింటి లోనికి, ఒక్క అద్వైతము, కొంతవరకు సాంఖ్యం మాత్రం జీవన్ముక్తి అన్న భావనను అంగీకరిస్తాయి. అందులోను, అద్వైత వేదాంతం తప్పనిసరిగా దానిని అంగీకరించాల్సిన విశిష్టతను సంతరించు కుంది.

'జీవన్ముక్తి' అన్న పదం వేదాంత సంబంధ ధర్మశాస్త్ర గ్రంథాలలో కనిపించదు. వేదాలలోగాని, మొదటి ఉపనిషత్తులలో, భగవద్గీత, బ్రహ్మ సూత్రాలలో కూడ దాని ప్రస్తావన లేదు. కాని ఆ తరువాతి గ్రంథాలలో దానిని గురించి అక్కడక్కడ మాత్రం పేర్కొనబడినట్లు తెలుస్తోంది. రమణమహర్షి అభిప్రాయంలో, "ఆత్మ, ముక్తి అన్నవి ఒకే అర్థాన్ని ఇచ్చే పదాలు. అంటే, జీవన్ముక్తి అన్నది సాపేక్షమైనదే గాకుండ, అక్కరలేని, అతిశయమైన పదం. "జీవన్" అని పేర్కొనడం అనవసరమంటారు. 'ముక్తుడు' అంటే 'ముక్తుడు' అంతే. అది సశరీరం లేదా శరీర రహితం కావచ్చు. ఇక జీవన్ముక్తి, విదేహముక్తి అన్న భేదం అజ్ఞానం వల్ల ఏర్పరచుకున్నవి మాత్రమే. జ్ఞానికి 'ముక్తి', 'బంధం' అన్నవాటి స్పృహ వుండదు. అవి

అజ్ఞానులు తెలుసుకుని దానిని తొలగించుకొనడానికి ఉద్దేశించ బడినవి. ఉన్నది ముక్తి ఒకటే, మరేవీ లేవు''.

జీవన్ముక్తులు రెండు స్థితులలో అంటే, రెండు వేర్వేరు సమతలములలో - ఒకటి స్వానుభవపరమైన స్థాయిలో, మరొకటి శాస్త్రీయమైన స్థాయిలో - ఉనికి కలిగి వుంటారని కొందరు భావిస్తారు. మనలాగే ముక్తులు కూడ ప్రపంచంలో వ్యవహరిస్తూ, మనం చూస్తున్న వస్తు, విషయాలను గమనిస్తూ వుంటారని అనుకుంటాం. జ్ఞాని అటు ఆత్మలో వుంటూ, ఇటు ప్రాపంచిక విషయాలను గమనిస్తూ వుంటే, అలా రెండు సమతలాలలో వున్నట్లేనని సామాన్యులు భావిస్తారు. దానిని భగవాన్ ఇలా విశద పరుస్తారు: జ్ఞాని కూడ బాటను గమనిస్తూ, అడ్డంకులు తప్పించు కుంటూ నడుస్తుంటాడు. కాని అది నీ దృష్టిలో అనుకోవడమే. జ్ఞాని ఆత్మనే చూస్తారు, అన్నింటిని ఆత్మలో అవలోకిస్తారు. ఉదాహరణకు, నీ ప్రతిబింబాన్ని నీవు అద్దంలో చూసుకుంటావు. అలా చూస్తున్నప్పుడు నీవు అద్దాన్ని, నీ ప్రతిబింబాన్ని, రెండింటినీ చూస్తావు. అద్దం సత్యమైనదని, తెలుసు కదా. అందులో కనిపించే ప్రతిబింబం యథార్థం కాదు. మరి అద్దాన్ని మాత్రమే చూడాలంటే, అందులో నీ ప్రతిబింబాన్ని చూడకుండ వుండాలా?''

**నీ సంగతి నీవు తెలుసుకో**

తమ సందర్శకుల గురించి చెబుతూ, మహర్షి ''ఇక్కడికి వచ్చినవారు కొందరు తమ సంగతి గురించి అడగరు. జీవన్ముక్తుడు

ప్రపంచాన్ని చూస్తారా? వారిపై కర్మల ప్రభావం వుంటుందా? దేహం చాలించిన తరువాత ముక్తి అంటే ఏమిటి? శరీరం రాలి పోయిన తరువాతనే మోక్షం లభిస్తుందా? లేదా శరీరంలో వున్నప్పుడు కూడానా? జ్ఞానియొక్క శరీరం తరువాత కాంతిలో కలిసిపోతుందా లేదా మరో విధంగా మరుగౌతుందా? శరీరం శవంగా మారినప్పటికి, అతడు ముక్తుడవుతాడా? ఇలాంటి అంతులేని ప్రశ్నలు అడుగుతారు. వాటన్నిటి గురించి చింతించాల్సిన పనేముంది? అవి తెలిస్తేనే విముక్తి లభిస్తుందా? అందుకే మోక్షం సంగతి అలా వదిలియ్యేండి. బంధమన్నది వుందా? నీ సంగతి నీవు మొట్టమొదట తెలుసుకో అంటాను'' అన్నారు.

జీవన్ముక్తికి, విదేహముక్తికి మధ్య భేదమేమి అని భగవాన్‌ను అడిగినప్పుడు, ''శరీరాన్ని ధరించివున్న జ్ఞాని జీవన్ముక్తుడు, శరీరం రాలిపోయినప్పుడు విదేహముక్తిని పొందుతాడు. కాని ఈ భేదం బాహ్యంలో చూసేవారి దృష్టిలో మాత్రమే. జ్ఞాని స్థితి ముందు గాను శరీరం విడిచిపెట్టిన తరువాత కూడ ఒక్కటే. మనం జ్ఞానిని మానవరూపంలో వున్నట్లు భావిస్తాం. కాని తాను ఆత్మ మాత్రమేనని అతనికి తెలుసు. అతనికి బాహ్యాంతరాలు అన్న తేడా లేదు. ఆ సత్య దృక్పథం ఏ రూపానికీ, ఆకారానికీ కట్టుబడి వుండదు'' అన్నారు.

భగవాన్ సాధకునితో ఒకసారి ఇలా అన్నారు. "మీ ఉద్దేశంలో జ్ఞాని అంటే ఎవరు? అతను శరీరమా, మరేదైనా వేరేనా? అతను శరీరం నుండి విడిగా వున్నట్లైతే, శరీరం యొక్క ప్రభావం అతనిపై ఏ విధంగా వుంటుంది? అంటే, బంధం, విముక్తి అన్నవి రెండూ ఊహాజనితాలే. అవి ఆత్మకు సంబంధించినవి కావు. అఖండము, చలనరహితము, స్వచ్ఛము అయిన ఆకాశంలాంటి అద్వైత సత్యాన్ని గురించిన ఊహలు ఎలా ఉదయిస్తాయి? అసలైన సత్యమేమిటంటే పుట్టుక, మరణం, బంధం లేవు. ముక్తికి తాపత్రయపడేవాడు, ముక్తి చెందినవాడు అంటూ ఎవరూ లేరు".

## ముక్తుడు మాత్రమే మరొక ముక్తుడిని గుర్తించగలడు

ఒక వ్యక్తి జీవన్ముక్తుడా, కాడా అన్నది ఎవరైనా ఎలా చెప్పగలరు? యధార్థమేమిటంటే, స్వయంగా ముక్తుడు మాత్రమే ఆ విషయాన్ని చెప్పగలడు. ఇంకా వ్యక్తి మానసిక స్థాయిలో పని చేస్తుంటే మనం చూడగలిగినది శరీరము, వ్యక్తిత్వం మాత్రమే. ఎవరైనా మాట్లాడడం లేదా చేస్తున్న దానిని బట్టి అతనిని ముక్తుడిగా గుర్తించలేం. ఎందుకంటే అది మన మానసికమైన తీర్పు మాత్రమే అవుతుంది. మనసన్నది లేని కారణంగా ఒక ముక్తుడు మాత్రమే మరొక ముక్తుని గుర్తించగలడు.

ఆత్మానుభవం అంచెలంచెలు, మెట్టుమెట్టుగా సంభవించదు. జీవన్ముక్తుడు శాశ్వతంగా, అప్రయత్నంగా ఆలోచనారహిత స్థితిలో వుంటాడని అనుకుంటాం. కాని భగవాన్ ఆ అనుభవం మనసు తగినంత స్వచ్ఛతను సాధించినప్పుడు మూడు స్థాయిలలో జరుగు

తుందంటారు. సవికల్ప స్థితిలో మనసు నిరంతర ప్రయత్నంతో, తీవ్రమైన ఏకాగ్రతతో ధ్యాన కేంద్రమైన ఏదేని వస్తువు లేదా విషయం మీద విడవకుండ ధ్యాస వుంచుతుంది. కేవల నిర్వికల్ప సమాధిలో మనసు తాత్కాలికంగా మాయమవుతుంది. శరీరం, ప్రపంచ స్పృహ లేకుండ ఆత్మయొక్క నిజమైన అనుభూతి కలుగుతుంది. కాని ఆ స్థితి తాత్కాలికమైనదే, ఆత్మసాక్షాత్కారం కాదు. మనసుతో సహా జ్ఞానేంద్రియాలు పని చేయనప్పటికి, ఇంకా మనోవికాసం జరగలేదు. ఇక ఆఖరి దశ - ముక్తి - సహజ నిర్వికల్ప సమాధిలో మనసు లేదా 'నేను ఆలోచన' (అహం వృత్తి) శాశ్వతంగా నాశనమౌతుంది.

ముక్తులలో కొందరు, కొద్దికాలం పాటు హృదయంలో మనసు పూర్తిగా అణగిన స్థితిలో వుండి జీవన్ముక్తుని వలె మాట్లాడ గలుగుతారని అంటారు. జ్ఞానోదయమైన వ్యక్తితో సమానంగా వాళ్ళు ఆత్మానుభవం చెందుతారు. కాని, వాళ్ళలో 'నేను-ఆలోచన' పూర్తిగా నశించక భవిష్యత్తులో తిరిగి తలెత్తుతుంది. శాశ్వతమైనది కాదు గనుక అది ఆఖరి దశ కాదు. జీవన్ముక్తుడు అవడానికి ఆత్మలో శాశ్వతంగా, స్థిరంగా వుండిపోవాలి.

* * *

**"నన్ను నే నెఱుఁగను" "నన్ను నే నెఱుఁగుదు"**
**ననుట హాస్యవిషయమగును; దాను**
**తన విషయమగుటకుఁ దాను రెండౌనె? తా**
**నొక్కఁడనుట యంద తోఁపినదియె ॥**

(మూలం: ఉన్నది నలుబది - సద్విద్య)

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్

(గత సంచిక తరువాయి)

తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## హృదయపూర్వక ప్రార్థన

✪ అరుణాచలా! ఈ ప్రేమ స్వరూపమైన జ్యోతి,
రమణాచలంలో వెలిగింపబడి ప్రకాశిస్తోంది.

✪ ఈ జ్యోతి తిరిగి లక్షలమంది హృదయాల్లో
ప్రజ్వరిల్లుతోంది;
అందరి మనస్సులలోని కల్మషాలను భస్మం చేసి
తేజస్సును వెదజల్లుతోంది.

✪ నన్ను కూడ యీ దీపమే వెలిగించింది;
హృదయంలో 'నేను' 'నేను' అని వెలుగుతోంది;
కానీ అనేక జన్మల సంస్కారాల దుమ్ము దానిని
ప్రకాశింపనివ్వడం లేదు
అందువల్ల ఆ దీపం మినుకు మినుకుమంటూ
మందంగా ఉంది.

✪ ఈ ప్రస్తుత మకిలి పాత్ర విచ్ఛిన్నమైతే;
స్వచ్ఛమైన నూతన పాత్రలలో ఆ జ్యోతి వెలుగు
చూడాలని వుంది.

✪ నాకది ఆనందాన్ని చేకూరుస్తుంది;
రమణాచల జ్యోతి నా చిన్నారులలో చూడగలుగుతాను;

✪ పేర్లు నేను చెప్పను, వాళ్లు సిగ్గుపడతారు,

నా చిన్నారులను చూసుకుని ప్రేమతో మురిసి పోతాను
ఆ ప్రేమ రమణాచలంలో వెలిగింపబడింది.

✪ వారి కుటుంబం వర్ధిల్లు గాక
ఆయన జ్యోతి ప్రజ్వరిల్లుగాక
కనపడని ఆ కాంతి చిరకాలము స్వయం ప్రకాశమవుగాక
అదే నేను హృదయపూర్వకంగా చేసుకొనే ప్రార్థన.

## శ్రీ భగవాన్‌ను స్తుతిస్తూ ఆరు కీర్తనలు

1. మూర్తీభవించిన 'ప్రజ్ఞ' అయిన శ్రీరమణులను చూచి మనము అబ్బురపడతాము; వారు జ్ఞాన ఖని; జనన మరణాలకు అతీతులు; చరాచర ప్రపంచమునకు నిరంతరమైన అండ; సాధకుల సేవలను సాదరముగా అందుకొను దయామయులు; సాటిలేని మేటి; వారిని మించిన వారు లేరు; నింగిని ప్రకాశిస్తూ యావత్ప్రపంచము ఆధారపడు సూర్యుని వంటివారు; ఆయన వలెనే మన హృదయ కోశములో ప్రకాశించు జ్ఞాన భాస్కరులు శ్రీరమణులు; అట్టి భగవానులకు మా నమస్సుమాంజలులు.
2. సుబ్రహ్మణ్య స్వరూపులూ అరుణాచలవాసీ అగు శ్రీరమణుల పాదపద్మములను పూజించు భక్తులు ధన్యులు, వారికి ఇంద్రియ నిగ్రహమూ, మనోలయమూ అనుగ్రహింప బడతాయి. ఆ భక్తునకు సంతోషమునూ, సంతాపమునూ సమదృష్టితో చూడగల స్థైర్యము లభిస్తుంది. చపల చిత్తమైన మనస్సునకు ఏకాగ్రత లభించి తన్మయమునకు దారి తీస్తుంది.

3. ఓం రమణాయ నమః అని జపించువారికి మరణ భయం పోతుంది. 'ఆత్మ' స్వరూపము మరుగునపడి, మృత్యువు కబళించు తరుణమున, పవిత్ర 'రమణ' శబ్దమును ధ్యానించు వారలకు మృత్యువు నుండి రక్ష లభించుటయే కాక మృత్యుంజయత్వము లభిస్తుంది.

4. హృదయకుహరంలో ప్రకాశంచు ఆత్మయే పంచభూతముల వలెనూ, సూర్యచంద్ర నక్షత్రముల వలెనూ, వివిధ దేవతా స్వరూపములగనూ మనకు దర్శనమిస్తుంది. విశ్వవ్యాప్తమైన రోదసివలెనూ, వీటంతటికీ మూలముగనూ కన్పించునది ఆత్మయే. అట్టి ఆత్మను రమణుల రూపములో పూజించెదము గాక.

5. శ్రీరమణులు పరిశుద్ధ ఆత్మ స్వరూపులు. వారి కరుణ హృదయాంతరాళముల నుండీ స్రవిస్తూ వుంటుంది. తేజోమయములైన వారి నేత్రద్వయం, వారిని ఆశ్రయించిన వారందరినీ దయతో ముంచెత్తుతుంది.

6. అందరూ వినండి! జ్ఞానస్వరూపులైన శ్రీరమణులు ఎచ్చట వసిస్తారో చెప్తాను రండి. అంతర్గతములూ, బాహ్య ప్రకటితములూ అయిన వ్యామోహములను జయించకుండా, హృదయ కుహరములో వసించు వారిని చేరుకొనుట అసంభవము. వారక్కడే కాంతులు వెదజల్లుతూ జ్ఞాన స్వరూపమైన క్షీరమును పంచిపెడుతున్నారు. రండు రండు! అచ్చటికి పోయి ఆ దయామృతమును గ్రోలి, మోక్షమును పొందుదాము! (సమాప్తం)

# రమణ మహర్షి యొక్క దైవిక లీలలు

## మరణ స్వీకారం

- చావలి రమాబాల

ఒకరోజు కపాలి శాస్త్రి, మరికొందరు భక్తులతో కలసి భగవాన్ స్కందాశ్రమంలో వుంటున్న రోజుల్లో గిరి ప్రదక్షిణకు బయలుదేర బోతున్నారు. ఆ సమయంలో మనవాసి రామస్వామి అయ్యరు విరూపాక్ష గుహలో కళ్ళుతిరిగి పడిపోయారని, ఆయన చాలా ఇబ్బంది పడుతున్నారని కబురు వచ్చింది. వెంటనే భగవాన్ విరూపాక్ష గుహకు వెళ్ళి చూసేసరికి రామస్వామి అయ్యరు ప్రాణాలతో పోరాడుతున్నారు. వారి గుండె అస్తవ్యస్తంగా కొట్టు కొంటోంది. ముఖ్య సూచికలన్నీ క్రమంగా దిగజారు తున్నాయి. భగవాన్ ఆయన ప్రక్కన కూర్చుని రామస్వామి తలపై తమ చేతినుంచారు. కొన్ని నిముషాలలోపే అయ్యరు స్పృహలోకి వచ్చి లేచి కూర్చున్నారు. ఆయన అంతా బాగున్నట్లుగా కనిపించారు. కాని అదే సమయంలో భగవాన్ ఎన్నడూ చూడని స్థితిలోకి జారు కున్నారు. ఆయన అసలు కదలిక లేకుండా, ప్రాణంతో లేనట్లు కూర్చుండిపోయారు. క్రమంగా ఆయన శరీరము పూర్తిగా వెనక్కి వాలి గోడకు అతుక్కుపోయింది. అలా కదలికలేకుండా భగవాన్ సుమారు గంటసేపు వుండిపోయారు. అప్పుడు కపాలి శాస్త్రిగారికి పరిస్థితి ఏమిటో అర్థమయింది. ఆయన స్కందాశ్రమానికి పరుగున వెళ్ళి ఆలివ్‌నూనెను తీసుకుని విరూపాక్ష గుహకు వచ్చారు. ఆ నూనెను భగవాన్ తలపై గట్టిగా రుద్దేసరికి కొంత సేపటికి భగవాన్ సాధారణ స్థితికి వచ్చి స్కందాశ్రమమును మరొకసారి ఎక్కిరి. తరువాత కపాలి శాస్త్రి ఏమైందని భగవానును అడిగితే వారు "రామస్వామి లేచి కూర్చున్నారు కాని నేను మాత్రం కదలలేక పోయాను నా తలపై నూనెమర్దన చేసిన తరువాతనే నాకు స్పృహ వచ్చినట్లనిపించింది. ఆ అనుభవము చాలా బాగున్నది" అని బదులిచ్చారు.

# ‘I’ Is A Door ( Part 2)

Philip Renard

The aham-vritti (the ‘I’-thought), was also called by Sri Ramana as *aham-idam*; this is the combination of ‘I’ (aham) with an object, something thought of, a ‘this’ (idam). So Aham-idam consists of pure Consciousness, or pure ‘I’, and everything of which Consciousness is conscious of, that is to say, of everything that is an object of ‘I’. Most of the time this object (idam) is superseded by another one each milli second. So in the ‘I’-thought a continuous gyration of ‘this’s is occurring, whereby the ‘I’ is identifying itself with a number of ‘this’s (‘I am this’, aham-idam), as well as separating itself from them (‘I and this’, also aham-idam). In the combination aham-idam, the idam always refers to a multiple, a continuous alternation. However aham always remains the same. It is always singular. And this is an important point. In fact that which we call an ‘object’ (whether it is a material object, sensory perceptible, or a psychic object, a thought) is always a simultaneous existence of subject and object, aham and idam (‘I’ and ‘this’). I am experiencing now that this particular object is present; now I experience that there is a new object; and now I experience that there is another object, etcetera. It is always aham-idam. There is always this mixture, this blend (which in fact is identical to the knot of Chit and jada which we mentioned earlier). And within this, aham always remains the same. In other words, all the time in which we imagine there are only objects in our

attention, there is ‘I’ simultaneously, as subject. Please note, not as ‘the I’, because this personal form is in fact an object, which is only temporarily existent, but we refer the subject (‘I’) without which no object is possible. Then, quite simply nothing happens.

Sri Ramana’s advice reads: remain with the always-present subject. And even though you are repeatedly attracted to objects, that does not matter. As soon as you become aware that you are enticed, you immediately recognize the subject (the light giving aspect) inevitably present within the luring object. It is always there. It is never absent. The advice is to stay with aham, ‘I’, and it becomes more and more pure and less and less distracted by beliefs such as ‘I am this’, ‘I am doing well’, ‘I am worthless’, etcetera. By following these instructions you recognize the presence of pure ‘I’, always subject, self-luminous, giving light from itself to whatever is an object. From itself? Yes, from itSelf, because the more you ask after the source of ‘I’, the more you can see that the ‘I’ in fact is mere ‘I’, totally objectless, radiating, continuous ‘I,I,I,I,I,I,I’. Now already ‘I’ is present and permanently radiant. Yes, it is still ‘entangled’ with all kinds of ‘this’s, but that does not alter its radiance and luminosity. Only the ‘this’s are recognized as such, and once released they are dissolved in pure ‘I’. The effect of the question ‘who am I?’ is that all ‘this’s drop off and just emptiness remains, an absence of all objects. This is ‘I’ in the pure sense of the word. By abiding here you have merged with what Ramana called Aham sphurana, the very first ‘I’-

vibration, the source of all manifestation. Ramana repeatedly used the expression Aham sphurana as an indication for 'I,I' (Aham Aham), for the most primary emanation of 'I'. Sphurana is something like the very first radiation, the still totally pure vibration of the origin. Aham sphurana is continuously present, always new and fresh, and hence this is exactly what 'I' am always.

In reality 'I' has never devoured or entangled by anything whatsoever. This emphasis is crucial. Otherwise there will rise a misunderstanding that there is an 'I' that is actually bad, and must be destroyed, and after which, there is a kind of no man's land from which a new, clean 'I' will arise. As a matter of fact there are no two I's; no 'I' needs to be replaced by any clean or pure 'I'. 'I' is always the same, always self-luminous and constantly present. Ramana's term 'annihilate' (naasha) refers to the 'I'-thought (aham-vritti), the entanglement of 'I' with an object (aham-idam), the inclination of the 'I' to present itself as an object. This has already been noted in the quotation from Talks with Sri Ramana Maharshi, Talk 286. Whilst describing the termination of the entanglement, Ramana uses the terminology "the 'I' remains pure," which means it "remains 'I' in its pure, primordial state." He does not say: "a new 'I' comes into existence." Something has always been there, and that remains in its pure form: 'I-I'. In another place he says: "The 'I' casts off the illusion of 'I' and yet remains as 'I'. Such is the paradox of Self-realisation. The realised do not see any contradiction in it." And further: "Only the annihilation of 'I'

